TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 47 శనివారం, మార్చి 14, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

# ఉచిత బస్సు ప్రయాణం

**హైదరాబాద్ :** రాష్ట్రంలో విద్యా రంగాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యా శాఖను తన వద్దే ఉంచుకుని.. ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టే దిశగా చర్యలు చేపడుతున్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లో నిర్వహించిన ఒక ప్రైవేట్ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తేల్చి చెప్పారు. మరీ ముఖ్యంగా నిరుపేదలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రంలో తీసుకురానున్నట్లు తెలిపారు. ఇక ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే ఒక శుభవార్త చెప్పనున్నట్లు సీఎం తెలిపారు. కొన్ని మారుమూల గ్రామాల్లో ఉన్న విద్యార్థులు.. ప్రభుత్వ స్కూళ్లకు వెళ్లి చదువుకునేందుకు.. కిలోమీటర్ల మేర ప్రయాణించి వెళ్తున్నారని పేర్కొన్న సీఎం రేవంత్ రెడ్డి.. వారికి రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే



విద్యార్థుల కోసం వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి ఉచితంగా లేదా 50 శాతం రాయితీతో బస్సు రవాణాను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇలా చేయడం వల్ల దూర ప్రాంతాల నుంచి వచ్చి.. ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం (2026-27) నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకే చోట విద్యను అందించే సమగ్ర విధానాన్ని అమలు చేయనున్నట్లు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వల్ల విద్యార్థులంతా ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే దగ్గర చదువుకునే అవకాశం కలుగుతుందని వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మోడల్ స్కూల్స్ లాగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇక ఈ తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో.. స్టూడెంట్స్‌కు ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉచితంగా అందిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఆస్పత్రులకు సీఎం రేవంత్ కీలక విజ్ఞప్తి చేశారు. హాస్పిటల్స్ తమకు వచ్చిన లాభాల్లో కొంత భాగాన్ని నిరుపేదల వైద్యానికి ఖర్చు చేయాలని సూచించారు.

## ఆర్టీసీలో సమ్మె సైరన్

### - యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చిన జేఏసీ నేతలు



**హైదరాబాద్ :** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో యాజమాన్యానికి జేఏసీ నేతలు సమ్మె నోటీసు ఇచ్చారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలని వారు నోటీసుల్లో కోరారు. పాత బకాయిలు రూ.2,500 కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరుతూనే, ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కూడా వారు డిమాండ్ చేశారు. అలాగే ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని వారు యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. నోటీసులు ఇచ్చేందుకు ముందు కార్మిక సంఘాలు హైదరాబాద్‌లోని బస్‌భవన్ వద్ద నిరసనకు దిగారు. ఈవీ బస్సులపై ఆర్టీసీ ఉద్యోగులే పనిచేయాలని, వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు ఇవ్వాలని ధర్నా చేపట్టారు. వెనక్కి వెళ్లే ప్రసక్తి లేదు : ఆర్టీసీని ఎందుకు ప్రభుత్వంలో ఎందుకు విలీనం చేయడం లేదని, అన్యాయంగా యూనియన్లను సర్కారు రోడ్డెక్కించిందని ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి వెళ్లే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని నేతలు తేల్చిచెప్పారు. గవర్నర్ వద్ద ఉన్న ఆర్టీసీ విలీన బిల్లుకు ఆమోదముద్ర ఎందుకు వేయించడం లేదని ప్రశ్నించారు. కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంతోనే మా యుద్ధం : రెండున్నర ఏళ్లు ఎదురు చూశామని ఇక తమకు ఓపిక నశించిపోయిందని కార్మిక సంఘాల జేఏసీ వ్యాఖ్యానించింది. ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు భరోసా లేదా తాము ఎలా బతకాలి? అని వాపోయారు. తమకు బడ్జెట్?లో ప్రత్యేకంగా వాటా కావాలన్నారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్?ను ఎందుకు మార్చరని ప్రశ్నించిన ఆర్టీసీ జేఏసీ నేతలు, యాజమాన్యానికి తనకు ఎలాంటి యుద్ధం లేదని చెప్పారు. కేవలం ప్రభుత్వంతోనే యుద్ధమన్నారు.

## హైదరాబాద్ నగరంలో మరో భారీ అగ్నిప్రమాదం



**కొండాపూర్, మార్చి 13 :** చందా నగర్ లోని ముంబై జాతీయ రహదారిపై ఉన్న అను ఫర్నిచర్ దుకాణంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఫర్నిచర్ దుకాణం కావడంతో క్షణాల్లో మంటలు పూర్తి భవనానికి అంటుకున్నాయి. జాతీయ రహదారిపై భారీ ఎత్తున మంటలు రావడంతో అటుగా వెళ్తున్న ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న చందా నగర్ పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అను ఫర్నిచర్ భవనం 5 అంతస్తులకు మంటలు వ్యాపించగా, షాప్ మూసివేసి ఉండటంతో లోపల ఎవ్వరు లేరని, వర్కింగ్ వేళల్లో జరిగి ఉంటే పెను ప్రమాదం జరిగేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఈశాన్యంలో బీజేపీతోనే శాంతి

### - కాంగ్రెస్‌వి అన్నీ స్వార్థంతో చేసుకున్న ఒప్పందాల

**న్యూ ఢిల్లీ :** ఈశాన్య రాష్ట్రాల్లో శాశ్వతంగా శాంతిస్థాపనకు బీజేపీ చర్యలు చేపట్టిందని, కానీ స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ వివిధ ఒప్పందాలు చేసుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. బాంబు పేలుళ్లు, తుపాకీ కాల్పుల మోతలు గతంలో ఈశాన్య రాష్ట్రాల్లో వినిపించేవని, కానీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు వచ్చాక ఇక్కడి పరిస్థితి మారిపోయిందని ఆయన తెలిపారు. ఇప్పుడు అసోం రాష్ట్రం శాంతి, అభివృద్ధిలలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందన్నారు. అసోంలోని కోక్రఝర్ జిల్లాలో బీజేపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి గువహటి నుంచి ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. కోక్రఝర్‌లో జరిగే సభకు మోదీ వెళ్లాల్సి ఉండగా, అకస్మాత్తుగా వర్షం కురవడంతో ఆయన ప్రయాణానికి ఆటంకం కలిగింది. స్థానికుల భూములను చొరబాటుదారులకు కట్టబెట్టడం ద్వారా భారత జాతీయ భద్రతను కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలోకి నెడుతోందని మోదీ విమర్శించారు. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని శిక్షించి, ఈ దేశంలో చొరబాటుదారులకు చోటు లేదనే స్పష్టమైన సందేశాన్ని ఇవ్వాలని అసోం ప్రజలకు పిలుపునిచ్చారు. అసోంలోని కోక్రఝర్ జిల్లాకు సంబంధించిన రూ.4,570 కోట్లు విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. కోక్రఝర్ జిల్లా బాష్‌బరీలో రైల్వేశాఖకు చెందిన పీరియాడిక్ ఓవర్ హాలింగ్ (పీఓహెచ్) వర్క్‌షాప్ పనులకు ప్రధాని మోదీ శుక్రవారం పునాది రాయి వేశారు. ఈ ప్రాజెక్టు వల్ల స్థానికంగా రైళ్ల నిర్వహణ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయి. ప్రధాని పచ్చజెండా ఊపి కోక్రఝర్ జిల్లాతో పాటు




ఈశాన్య రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని పెంచే మూడు కొత్త రైలు సేవలకు శ్రీకారం చుట్టారు. ఈ మూడు రైలు సర్వీసుల్లో కామాఖ్య - చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గువహటి - న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్, నారంగి కామాఖ్య - చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ అనేది ఈశాన్య రాష్ట్రాలతో దక్షిణ భారతదేశాన్ని లింక్ చేస్తుంది. ఈ కొత్త రైలు సర్వీసులు అసోంలో టూరిజం, రవాణా, వ్యవసాయం, గ్రామీణ వికాసాలకు ఊతం ఇస్తాయి. అసోం మాలా 3.0 అనే ప్రధానమైన రోడ్డు మౌలిక సదుపాయాల ప్రాజెక్టు పనులకు ప్రధాని మోదీ శుక్రవారం భూమిపూజను నిర్వహించారు. రూ.3,200 కోట్లు విలువైన ఈ ప్రాజెక్టు ద్వారా అసోంవ్యాప్తంగా 900కుపైగా కి.మీ రోడ్లను నిర్మించనున్నారు. నేషనల్ హైవేలను, గ్రామీణ రోడ్లతో అనుసంధానించనున్నారు.

### అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో 1,444 మంది

## ఇరాన్ పౌరులు మృతి

**ఇరాన్ :** పశ్చిమాసియాలో యుద్ధం భీకరంగా కొనసాగుతోంది. ఇరాన్‌లోని భద్రత చెక్‌పాయింట్లపై, లెబనాన్‌లోని పర్యాటక ప్రాంతంపై అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేశాయి. ఈ దాడుల్లో 21 మంది మరణించగా 32 మంది గాయపడ్డారు. మరోవైపు తమ దేశంలోని జనావాసాలే లక్ష్యంగా ఇరాన్ దాడులకు పాల్పడుతోందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఇది ఘోరమైన యుద్ధ నేరమని పేర్కొంది. అటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా చేస్తున్న దాడులపై ఇజ్రాయెల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. హెజ్‌బొల్లా మిలిటెంట్ సంస్థ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించింది. యుద్ధంలో ఇప్పటివరకు 1,444 మంది ఇరాన్ పౌరులు మృతి అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో 1,444 మంది ఇరాన్ పౌరులు మృతి ఫిబ్రవరి 28 నుంచి 1,444 మంది చనిపోయినట్లు ఇరాన్ ఆరోగ్యశాఖ వెల్లడిఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కీలక కామెంట్స్ చేశారు. మొజ్తాబా ఖమేనీ ఉగ్రవాద పోషకుడని దుయ్యబట్టారు. ఆయన్ను కూడా తాము లక్ష్యంగా చేసుకోవచ్చని చెప్పారు. ఉగ్ర సంస్థల నేతల జీవితాలకు తాను భరోసా ఇవ్వలేనని మొజ్తాబాను ఉద్దేశించి మాట్లాడారు. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ కీలుబొమ్మగా మొజ్తాబా ఖమేనీని నెతన్యాహు అభివర్ణించారు. అమెరికాకు చెందిన సైనిక విమానం కేసీ-135 ట్యాంకర్ ఇరాక్‌లో కుప్పకూలింది. ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది చనిపోయినట్లు ఇరాన్‌కు ప్రెస్ టీవీ తెలిపింది. ఈ విమానాన్ని తామే కూల్చామని ఇరాన్ మద్దతు ఉన్న ఇస్లామిక్ ప్రతిఘటన దళం పేర్కొంది. అయితే దీన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ తోసిపుచ్చింది. శత్రువుల వల్ల ఇది జరగలేదని తెలిపింది. గాలిలో ఉండగానే ఫైటర్ జెట్‌లలో ఇంధనాన్ని నింపడానికి ఈ ట్యాంకర్ విమానాన్ని ఉపయోగిస్తారు.



## గ్యాస్, పెట్రోల్ కొరతకు

# కేంద్రమే కారణం



**హైదరాబాద్, మార్చి 13 :** గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్రప్రభుత్వమే కారణమని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కేంద్రప్రభుత్వ వైఫల్యంతోనే గ్యాస్ సమస్య వచ్చిందని ఫైర్ అయ్యారు. తెలంగాణలో గ్యాస్ కొరతపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. యుద్ధం నేపథ్యంలో కేంద్రం తక్షణం స్పందించాలని పట్టుబట్టారు. మూసీపై తెలంగాణ ప్రభుత్వానికి ఓ విజన్ ఉందని స్పష్టం చేశారు. పీపీటీ ద్వారా అన్ని అనుమానాలు నివృత్తి చేస్తామని తెలిపారు. మూసీపై గాంధీ మనవడు తుషార్ గాంధీకి తప్పుడు సమాచారం అందినట్లుందని అన్నారు. మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తాం..మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా కల్పించారు. మూసీ పరిసరాలను కాలుష్యం లేకుండా సుందరంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. మూసీ విషయంలో తమ ప్రభుత్వం అజెండా తెలపడానికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. మూసీపై ప్రతిపక్షాల నేతలు అనవసరపు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ తెలంగాణలో ఒక అజెండాతో ఉందని.. దేశవ్యాప్తంగా మరో అజెండాతో ఉందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలకు తమ ప్రభుత్వంపై విమర్శలు చేసే హక్కు లేదని చెప్పుకొచ్చారు. ఆర్టీసీ కార్మికులకు అన్యాయం చేసిందే బీఆర్ఎస్ అని ఆగ్రహించారు. ఎలక్ట్రిక్ బస్సులను అమల్లోకి తీసుకురావడం కేంద్రప్రభుత్వం నిర్ణయమని తెలిపారు. అసెంబ్లీలో అన్నింటికి తాము సమాధానం చెబుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## గ్యాస్ కొరత లేకుండా చూసే

# బాధ్యత మాది




**హైదరాబాద్, ఫిబ్రవరి 13:** దేశవ్యాప్తంగా నెలకొన్న ఇంధన, గ్యాస్ సరఫరా పరిణామాలపై తెలంగాణ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది. అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరా అనేది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని గుర్తు చేస్తూ.. ప్రస్తుత పరిస్థితులపై మంత్రి ఉత్తమ్ పలు కీలక వివరాలను వెల్లడించారు. కేంద్రం గైడ్ లైన్స్ - రాష్ట్ర ప్రభుత్వ చర్యలు మార్కెట్‌లో కొంత మేర గ్యాస్ కొరత ఉందని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ప్రకటించిందని, దానికి అనుగుణంగా రాష్ట్రాలకు కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉత్పత్తి పెంపు: ప్రొడక్షన్‌ను పెంచామని కేంద్రం తెలిపిందని, ఈ నేపథ్యంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. తమను కూడా అత్యవసర సేవల కింద గుర్తించి సిలిండర్లు సరఫరా చేయాలని హోటల్, రెస్టారెంట్ యజమానులు చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని. అత్యవసర సేవలకు గ్యాస్ కొరత లేకుండా చూసే పూర్తి బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని ఉత్తమ్ చెప్పారు

### దేశంలోనే అది మట్నదటి ఏఐ క్యాంపస్

## బిట్స్ బిలానీ ప్రతినిధులు

**అమరావతి, మార్చి 13:**
రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న బిట్స్ పిలానీ దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్‌గా ఉండబోతోందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు ఆ సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికతో పాటు వ్యవసాయం నుంచి వాతావరణం, ఆరోగ్య సంరక్షణ వంటి కోర్సులు సైతం ఇక్కడ ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి లోకేశ్‌కు వారు వివరించారు.



శుక్రవారం ఉండవల్లిలోని మంత్రి లోకేశ్ నివాసంలో ఆయనతో బిట్స్ పిలానీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బిట్స్ చేపట్టిన నిర్మాణ ప్లాన్లను లోకేశ్ పరిశీలించి.. సంతృప్తి వ్యక్తం చేశారు. సాధ్యమైనంత త్వరగా అమరావతి క్యాంపస్ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని వారిని మంత్రి లోకేశ్ కోరారు. బిట్స్ పిలానీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ తదితర కోర్సులు అమరావతి క్యాంపస్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రెండు దశల్లో 7 వేల మంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా అమరావతి బిట్స్ పిలాని నిర్మాణాలను చేపడుతున్నామని చెప్పారు. ఈ క్యాంపస్‌పై వచ్చే ఐదేళ్లలో రూ. 1000 కోట్ల పెట్టుబడి పెడతామని వారు ఈ సందర్భంగా వివరించారు. అలాగే సీఎం చంద్రబాబునాయుడు దార్శనికతకు అనుగుణంగా నెక్స్ట్ జెన్ టెక్నాలజీలతో ఈ క్యాంపస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఈ నిర్మాణంలో గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ వంటి పర్యావరణహిత విధానాలను పాటిస్తున్నామని తెలిపారు. బిట్స్ ప్రతినిధులు సిద్ధార్థ బెనర్జీ, ఎన్. చెన్నవీర్, బీఎస్ సహాని తదితరులు మంత్రి లోకేశ్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# అర్హులైన అన్ని వర్గాల పేద ప్రజలకు డబుల్ బెడ్ రూములు ఇవ్వాలి

**- మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ మార్చ్ 13**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని వాగ్దానం చేసి 2 సంవత్సరాలు గడిచిపోయిన, ఇప్పటివరకు లబ్ధిదారులకు అందజేయడంలో విఫలం అయినందుకు నిరసనగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ తక్షణమే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అధ్యక్షతన శేరిలింగంపల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిర్వహించిన బీజేపీ మహా ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి , బీజేపీ శ్రేణులు, దరఖాస్తుదారులతో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. పేద ప్రజలు అద్దె ఇళ్లలో నివసిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వేలాది మంది డబుల్



బెడ్ రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు ఎవరికి ఇళ్లు కేటాయించలేదని తెలిపారు. నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో పెద్ద తేడా లేదని, ప్రజల మేలు కోసం నిజమైన సంకల్పంతో పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలను మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు గట్టి గుణపాఠం చెబుతారని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, బీజేవైఎం నాయకులు, మహిళా నాయకులు, మహిళా కార్యకర్తలు మరియు పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజా ప్రతినిధుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్

**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజాప్రతినిధుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో పాల్వంచ 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిపాలనలో ప్రజాప్రతినిధుల బాధ్యతలు,నగర అభివృద్ధి కార్యక్రమాలు, పరిశుభ్రత నిర్వహణ,ఘన వ్యర్థాల నిర్వహణ,స్ట్రీట్ లైటింగ్,నీటి సరఫరా వంటి అంశాలపై అధికారులచే వివరమైన అవగాహన కల్పించారు. అలాగే వైద్య శాఖ నిర్వహిస్తున్న చికిత్స కేంద్రాలను సందర్శించి,అక్కడ అందుతున్న వైద్య సేవలు మరియు సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. డివిజన్‌లోని లైన్ మెన్‌లతో కలిసి డివిజన్ పరిధిలో ఉన్న కరెంట్ పోల్స్ మరియు ఎక్కడెక్కడైతే స్ట్రీట్ లైట్లకు ఎల్‌టి లైన్ అవసరం ఉందో వాటిపై సమీక్ష నిర్వహించి,సమస్యల పరిష్కారానికి సంబంధిత సూచనలు తెలియజేశారు. అదే విధంగా కాలనీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు మరియు డ్రైనేజ్ క్లీనింగ్ పనులు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ప్రజల సమస్యల పరిష్కారం మరియు డివిజన్ అభివృద్ధి కోసం 12-3-2026 న జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మున్సిపల్ అధికారులు,లైన్ మెన్‌లు మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# సమయానికి నిధులు విడుదల కాక- జీతం రాక ఆవేదనలో 108 అంబులెన్స్ సిబ్బంది

**గత ఆరు నెలలుగా నిధులు విడుదలలో జాప్యం చేస్తున్న ప్రభుత్వం**

**మన మహతి. న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా.**

ప్రతినెల క్రమం తప్పకుండా నిధులు విడుదల చేయాలి 108 అత్యవసర సేవలకు ఈ ప్రభుత్వం

నారాయణపేట జిల్లా :ప్రాణాపాయ పరిస్థితుల్లో ప్రజలప్రాణాలను కాపాడేందుకు పగలు--రాత్రి తేడా లేకుండా సేవలందిస్తున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఈరోజు తమ కుటుంబాల పోషణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతినెల రావాల్సిన జీతాలు సకాలంలో అందకపోవడం వల్ల వారి జీవితం కష్టాల్లో మునిగిపోయింది. ఇప్పటికే అరకొరగా వచ్చే జీతాలు కూడా సమయానికి అందకపోవడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న 108 సిబ్బంది తీవ్ర ఆవేదన వ్యక్తం




చేస్తున్నారు. ప్రాణాలు కాపాడే సేవ చేస్తున్న వారే తమ కుటుంబాలను పోషించలేని పరిస్థితికి చేరుకోవడం బాధాకరం. ప్రతినెల 10వ తేదీ లోపు జీతాలు అందకపోవడం వల్ల ఇంటి అద్దెలు చెల్లించడం, పిల్లల స్కూల్ ఫీజులు ఇవ్వడం, నెలవారీ ఈఎంఐలు తీర్చడం చాలా కష్టంగా మారింది. కొంతమంది సిబ్బంది అయితే రోజువారీ ఖర్చులకు కూడా డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ప్రజల ప్రాణాలను రక్షించేందుకు ఎప్పుడూ ముందుండే 108 సిబ్బంది ఈరోజు తమ సమస్యలతో నిస్సహాయ స్థితిలో ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి రావాల్సిన బకాయిలను విడుదల చేసి, ప్రతి నెల నిధులను సకాలంలో విడుదల చేసి జీతాలు సమయానికి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని 108 సిబ్బంది వేడుకుంటున్నారు.

# పాత విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్థంభాల ఏర్పాటు

**- 16వ వార్డ్ కౌన్సిలర్ అల్కూరి పావని..**



**మన మహతి న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్**

మున్సిపాలిటీ 16వ వార్డులో వేసవికాలం ను దృష్టిలో ఉంచుకొని శిథిలావస్థకు చేరుకున్న పాత విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామని స్థానిక వార్డు కౌన్సిలర్ అలుకురి పావని తెలిపారు. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అడిగిన వెంబడే పాడుబడిపోయిన పాత స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారని, ఇందుకు వార్డు సభ్యుల తరఫున ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, పైప్ లైన్ పనులు చేపట్టారని, త్వరలోనే మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి 16 వ.వార్డును నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆలుకూరి రవికుమార్ , అనంపల్లి రమేష్ ,వల్లంపల్లి గురురాజ్, వినయ్ కుమార్ , బుగ్గప్ప, శంకర్ స్థానికులు పాల్గొన్నారు..

# సంగారెడ్డిలో ఇఫ్తార్ విందు ఏర్పాట్లను పరిశీలించిన తూర్పు భరత్ సాయి రెడ్డి, అఫ్సర్‌తో.

**- ఈనెల 15న జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు.**

**సంగారెడ్డి పట్టణంలోని మిలాద్ గ్రౌండ్ లో ఇఫ్తార్ విందు.**





**సంగారెడ్డి, మార్చ్ 13,మన మహతి న్యూస్ :**

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 15న ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించనున్నారు. సంగారెడ్డి పట్టణంలోని మిలాద్ మైదానం వేదికగా ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. జగ్గారెడ్డి కుమారుడు తూర్పు భరత్ సాయిరెడ్డి మిలాద్ మైదానం వద్దకు వచ్చారు. ఇఫ్తార్ విందుకోసం జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షఫీ హాఫీజ్ తో కలిసి ఇఫ్తార్ విందుకోసం కొనసాగుతున్న పనులను చూశారు. వేల సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరుకానుండటంతో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్నారు. ఈసారి కూడా భారీ స్థాయిలో ఇఫ్తార్ విందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే దాదాపుగా పనులు పూర్తికావొచ్చాయి. ఈ పనులన్నింటినీ భరత్ సాయి రెడ్డి దగ్గర ఉండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నేతలు బబ్బు, తాహేర్, ఆరిఫ్, మొయిజ్, నవాజ్, ఫయాజ్, ఆమీన్, ఫైజ్, నదీమ్, బాబా, అన్వర్, కౌసర్, షఫీ, యాదుల్ల, యావర్, అఫ్సర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, శాంతి పాల్గొన్నారు.

# శాంతి నికేతన్ గ్రామర్ హై స్కూల్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ.




**మన. మహతి న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్**

నియోజకవర్గం. 16వ వార్డు కౌన్సిలర్ ఆల్కూరి పావని ముఖ్య అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు గాబర పడకుండా తడబడకుండా మీరు సంవత్సరం పాటు చదివినటువంటి పుస్తకాల నుంచి వచ్చే ప్రశ్నలు ఉంటాయి కాబట్టి మీరు భయపడకుండా తలపడకుండగా వచ్చేటటువంటి ప్రశ్నలకు ధీటుగా సమాధానాలు ఇచ్చి మంచి మార్కులతో అందరూ కూడా ఉత్తీర్ణులు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములోపట్టణ అధ్యక్షులు రవికుమార్ గారు మరియు మాజీ ఎం.పి.టి.సి. లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాం బిన్ ఉమర్, అంజయ్య ఆచారి, పాఠశాల కరస్పాండెంట్ రోహిణి మేడం, సీనియర్ ఉపాధ్యాయులు బ్రహ్మానందం సార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పి.ఇ. టి. అమ్రేష్ సార్, ఇందిరా మేడం, వెంకటేష్ సార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# డీఈఈటీ -- మహీంద్రా ఁ మహీంద్రా జాబ్ డ్రైవ్ విజయవంతం.

**సంగారెడ్డి, మన మహతి న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా, డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (ఞజుఋ) ఆధ్వర్యంలో మహీంద్రా ఁ మహీంద్రా ట్రాక్టర్స్, జహీరాబాద్‌లో 800కు పైగా ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన మెగా జాబ్ డ్రైవ్ విజయవంతమైంది.

జాబ్ డ్రైవ్ వివరాలు
- తేదీ: 13 మార్చి 2026
- సమయం: ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు
- స్థలం: గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, సంగారెడ్డి

నమోదు మరియు ఫలితాలు
- మొత్తం నమోదులు: 756
- 1వ రౌండ్ టెలిఫోనిక్ ఇంటర్వ్యూలో ఎంపిక: 295
- జాబ్ డ్రైవ్‌లో హాజరైనవారు: 125
- ఆఫర్ లెటర్స్ అందుకున్నవారు: 78

ఉద్యోగ అవకాశాలు:
- ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా అభ్యర్థులకు



- మెషినింగ్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్ వంటి సాంకేతిక విభాగాల్లో
- క్వాలిటీ మరియు లైన్ సపోర్ట్ విభాగాల్లో

ఉద్ఘాటన మరియు అధికారులు
- డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, సంగారెడ్డి
- శ్రీమతి వనిత సంతోష్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్, సంగారెడ్డి
- శ్రీ తుల్జ నాయక్, జనరల్ మేనేజర్, డిఐసి, సంగారెడ్డి
- శ్రీ డాన్ లెవిస్, హెడ్, స్కిల్ డెవలప్‌మెంట్, మహీంద్రా ఁ మహీంద్రా
- శ్రీ వి. ఎస్. రామ్, ప్లాంట్ హెడ్, జహీరాబాద్ ప్లాంట్, మహీంద్రా ఁ మహీంద్రా
- శ్రీ పి. వంశీధర్ రెడ్డి, డీఈఈటీ
- డాక్టర్ ఎం. చంద్రశేఖర్, డీఈఈటీ

ఈ సందర్భంగా, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (౧+××జ) చైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి గారు ఎంపికైన అభ్యర్థులను అభినందించారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతం కావడంతో, సదాశివపేట, జహీరాబాద్, సంగారెడ్డిలో జరగనున్న జాబ్ డ్రైవ్‌లలో పాల్గొనడానికి డీఈఈటీలో నమోదు చేసుకోవాలని ఉపాధి నిమిత్తం ఉన్న యువతను ఆమె కోరారు.

## పాల్వంచ పట్టణం లోని 38 వ డివిజన్ ను అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తా.. కార్పొరేటర్ బత్తుల మధుచంద్.



**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:** 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ ఆధ్వర్యంలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 13-3-2026 న డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.గత వారం రోజులుగా కాలనీలో పేరుకుపోయిన చెత్తను గుర్తించి,ట్రాక్టర్ల ద్వారా పూర్తిగా తరలించే కార్యక్రమం చేపట్టారు.అదేవిధంగా కాలనీలోని డ్రైనేజీలను పరిశీలించి,మురుగు నీరు సాఫీగా వెళ్లే విధంగా డ్రైనేజ్ క్లీనింగ్ పనులు కూడా చేపట్టడం జరిగింది.కాలనీలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల సహకారం కూడా అవసరమని,ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా మున్సిపల్ చెత్త సేకరణ బండికి మాత్రమే ఇవ్వాలని కార్పొరేటర్ బత్తుల మధుచంద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు మరియు చెత్త తరలింపు పనులు నిరంతరం కొనసాగిస్తూ, పరిశుభ్రమైన డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు. జిల్లా ఎస్పీ



**మన మహతి. న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా.** నేటి.నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యే పది పరీక్షలకు పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 8:30 గంటల నుంచి 1:30 గంటల వరకు పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. కేంద్రాలకు దగ్గరలో సభలకు, సమావేశాలకు అనుమతి లేదని, జిరాక్స్ దుకాణాలు మూసివేయాలన్నారు.

## గ్యాస్ కొరత అపోహలను నమ్మవద్దు'



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.** వంట గ్యాస్ కొరతపై అపోహలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీందర్ రెడ్డి, శ్రీను పాల్గొన్నారు. గ్యాస్ సరఫరాపై తక్షణం సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి, ప్రజలకు నిరంతర సరఫరా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## డాక్టర్ కే నారాయణ తో కలిసి మొక్కలు నాటిన విశ్వామిత్ర చౌహాన్



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ సిపిఐ పార్టీ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కే నారాయణ మరియు కొత్తగూడెం నగర మేయర్ మూడ్ గణేష్ తో కలిసి 1380వ మొక్కగా తైవాన్ మామిడి మొక్కలు నాటారు ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ పర్యావరణంకై చిన్నారి చేస్తున్న సేవలు అమోఘమని ఇంత చిన్న వయసులో చిన్నారి చేస్తున్న ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని భవిష్యత్తులో పచ్చదనం కోసం చిన్నారి చేస్తున్న యజ్ఞం ముందుకు సాగాలని ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని అన్నారు పర్యావరణాన్ని రక్షించుకోవడం కోసం మొక్కలు నాటే అవశ్యకత చాలా ఉందని పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మానవ మనుగడని మనకు అవసరమైన ఆక్సిజన్ ఆహారం మరియు నీటిని పర్యావరణమే అందిస్తుందని ప్రస్తుత కాలంలో కాలుష్యం అడవుల నరికివేత మరియు గ్లోబల్ వార్మింగ్ వంటి కారణాల వల్ల పర్యావరణం ప్రమాదంలో ఉందని పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని అన్నారు వృక్షో రక్షతి రక్షితః అన్నట్లుగా మనం ప్రకృతిని రక్షిస్తే, ప్రకృతి మనల్ని రక్షిస్తుందని అన్నారు

# సత్యనారాయణ కాలనీ ఎన్నికల్లో ఏకపక్ష వైఖరి వీడాలి: కాలనీవాసుల హెచ్చరిక

**- అందరికీ ఓటు హక్కు కల్పించకపోతే 'సమాంతర అసోసియేషన్' ఏర్పాటుకు సిద్ధం**

**- ఎన్నికల అధికారి గొగ్గు మధుసూదన్ రెడ్డికి వినతి పత్రం అందజేత**



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం మార్చ్ 13:** సత్యనారాయణ కాలనీ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ వివాదస్పదంగా మారుతోంది. కాలనీలోని ప్రతి ఇంటి యజమానికి ఓటు హక్కు కల్పించాలని, పారదర్శక పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ కాలనీ నివాసితులు శుక్రవారం ఎన్నికల నిర్వహణ అధికారి గొగ్గు మధుసూదన్ రెడ్డి కలిసి వినతి పత్రం సమర్పించారు.

190 మందికే ఓటా? 500 ఇళ్ల పరిస్థితి ఏంటి?

ఈ సందర్భంగా నివాసితులు మాట్లాడుతూ కాలనీలో సుమారు 500 పైచిలుకు ఇళ్లు ఉన్నాయని, కానీ కేవలం 190 మందిని మాత్రమే ఓటర్లుగా పరిగణించడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. ప్రస్తుతం అధికారికంగా ఉన్న అసోసియేషన్ బాడీకి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, కొందరు వ్యక్తులు తమకు అనుకూలమైన వారిని వెనకేసుకొస్తూ రహస్యంగా ఎన్నికలు జరిపించేందుకు కుట్ర చేస్తున్నారని వారు ఆరోపించారు.

నివాసితుల ప్రధాన డిమాండ్లు:

- సార్వత్రిక ఓటు హక్కు: కాలనీలో నివసించే ప్రతి ఇంటి యజమానిని ఓటరుగా నమోదు చేయాలి.
- పారదర్శకత: ప్రస్తుత కమిటీ సమక్షంలో, అందరికీ తెలిసేలా బహిరంగంగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలి.
- ఏకపక్ష నిర్ణయాల రద్దు: కొందరి ప్రయోజనాల కోసం మెజారిటీ నివాసితులను ఓటింగ్ ప్రక్రియకు దూరం చేసే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలి.

తీవ్ర హెచ్చరిక -- మరో అసోసియేషన్ దిశగా.అర్హులైన వారందరికీ అవకాశం ఇవ్వకుండా, మొండిగా ఎన్నికలు నిర్వహిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కాలనీవాసులు హెచ్చరించారు. ఇదే ధోరణి కొనసాగితే, ప్రస్తుత అసోసియేషన్ పట్ల నమ్మకం లేక కాలనీ సంక్షేమం కోసం తామంతా కలిసి మరొక నూతన అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకోవాల్సి వస్తుందని వారు స్పష్టం చేశారు. నియంతృత్వ పోకడలతో అసోసియేషన్‌ను విచ్ఛిన్నం చేయవద్దని వారు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన ముఖ్య నాయకులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో నివాసితులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# రాష్ట్రం లో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్నదృష్ట్యా వీడియో కాన్ఫరెన్స్







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహతి న్యూస్ మార్చ్ 13 ప్రతినిధి :-** రాష్ట్రం లో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్నదృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.


ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతోపాటు ఆసుపత్రిలకు,విద్యాస ంస్థలకు, వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి, గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ యాసంగి ధాన్యం సేకరణ కు గన్నీలు,ధాన్యం నిల్వలకు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలలో వరి సాగు పెరిగిందని, పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు.అనంతరం మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి కలిసి డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లయ్ మానిటరింగ్ కమిటీ అధికారులతో సమీక్షిస్తూ బాట్లింగ్ ప్లాంట్ల వద్ద, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద, ఎల్పిజి సరఫరా వాహనాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలిని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎవరైనా వినియోగదారులు ఎల్పిజి సిలిండర్స్ ను బ్లాక్ మార్కెట్ లకు తరలించిన యెడల కట్టినమైన చర్యలు ఉంటాయని అన్నారు. జిల్లా లో 52 డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ద్వారా గ్యాస్ సిలిండర్ పంపిణీ జరుగుతుందని వాటి డెలివరి లో ఏవైనా ఆటంకాలు ఎదురైనపుడు జిల్లా లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్లైన్ నం: 040-29700820 ను సంప్రదించగలరు.

గృహ సంబందిత అవసరాలకు సరఫరా చేసే ఎల్పిజి సిలిండర్లను ప్రతిరోజు ఆర్డిఒలు, తహశీలాదార్లు, అసిస్టెంట్ సివిల్ సప్లయ్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. అసత్య ప్రచారాలు నమ్మొద్దని, వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని గృహ వినియోగానికి, ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డియమ్ సివిల్ సప్లయ్ సుగుణ బాయి , జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, జిల్లా హార్టీకల్చర్ అధికారి శ్రీధర్, ఎల్పిజి జిల్లా కొ- ఆర్డినేటర్, ఎల్పిజి సేల్స్ ఆఫీసర్ సంబందిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఐఐటీ హైదరాబాద్‌లో కెమికల్ ఇంజినీరింగ్‌లో రెండు కొత్త ఎం.టెక్ కోర్సులు.

**సంగారెడ్డి, మార్చ్ 13,మన మహతి న్యూస్ :** ఆధునిక పరిశ్రమల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (××ుఎ) లోని కెమికల్ ఇంజినీరింగ్ విభాగం రెండు కొత్త అత్యాధునిక పీజీ ప్రోగ్రామ్‌లను ప్రారంభించింది. డిజిటల్ మరియు కంప్యూటేషనల్ రంగాల్లో వేగంగా జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ఇంజినీర్లను సిద్ధం చేయడం లక్ష్యంగా ఈ కోర్సులను ప్రవేశపెట్టింది.ప్రారంభించిన కోర్సులు ఎం.టెక్ ఇన్ ూా×/మీా ఇన్ కెమికల్ ఇంజినీరింగ్ మరియు ఎం.టెక్ ఇన్ కంప్యూటేషనల్ కెమికల్ ఇంజినీరింగ్.ూా×/మీా తో కెమికల్ ఇంజినీరింగ్ఎం.టెక్ ఇన్ ూా×/మీా ఇన్ కెమికల్ ఇంజినీరింగ్ కోర్సు ద్వారా కెమికల్ ఇంజినీరింగ్ ప్రాథమిక సూత్రాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ మరియు డేటా ఆధారిత మోడలింగ్‌తో సమన్వయం చేస్తారు. ఈ కోర్సులో భాగంగా విద్యార్థులు ప్రాసెస్ ఆప్టిమైజేషన్, మెటీరియల్స్ డిస్కవరీ, రియాక్షన్ ఇంజినీరింగ్, స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, సస్టైనబుల్ ఎనర్జీ సిస్టమ్స్ వంటి రంగాల్లో ఆధునిక అల్గోరిథమ్‌లు మరియు విశ్లేషణా పద్ధతులను ఉపయోగించడం నేర్చుకుంటారు.కంప్యూటేషనల్ కెమికల్ ఇంజినీరింగ్ఎం.టెక్ ఇన్ కంప్యూటేషనల్ కెమికల్ ఇంజినీరింగ్ కోర్సు సంక్లిష్టమైన కెమికల్ ప్రక్రియల మల్టీస్కేల్ మోడలింగ్ మరియు సిమ్యుల ేషన్‌పై దృష్టి సారిస్తుంది. ఈ కోర్సులో కెమికల్ ఇంజినీరింగ్, గణితం మరియు కంప్యూటింగ్ అంశాలను సమన్వయం చేస్తూ కంప్యూటేషనల్ థర్మోడైనమిక్స్, కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్, మాలిక్యులర్ మోడలింగ్, రియాక్షన్ మోడలింగ్, న్యూమరికల్ ఆప్టిమైజేషన్ వంటి అంశాలను బోధిస్తారు.

ఈ రెండు ప్రోగ్రామ్‌లలో పరిశోధన, ప్రాక్టికల్ కంప్యూటేషనల్



శిక్షణ మరియు పరిశ్రమలతో పరస్పర చర్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు కెమికల్స్, ఫార్మాస్యూటికల్స్, ఎనర్జీ, అడ్వాన్స్డ్ మెటీరియల్స్ మరియు డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ వంటి రంగాల్లో మంచి కెరీర్ అవకాశాలు లభించే అవకాశముందని సంస్థ వెల్లడించింది.

# ఏఐ వల్ల కొన్ని ఉద్యోగాలు పోయినా మరిన్ని వస్తాయి: పరిశ్రమ నిపుణులు.








**సంగారెడ్డి, మార్చ్ 13,మన మహతి న్యూస్ :** కృత్రిమ మేధస్సు (ఏఐ) విస్తృత వినియోగం కారణంగా తొలి దశలో కొన్ని ఉద్యోగాలు తగ్గినా, భవిష్యత్తులో మరిన్ని కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయని పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడ్డారు. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా సుమారు 8.5 కోట్ల ఉద్యోగాలను ఏఐ ప్రభావితం చేయవచ్చని, అదే సమయంలో 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ అభిప్రాయాలు గీతం దీమెడీ తో బె యూనివర్సిటీ లోని కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మూడో దఫా ఇండస్ట్రీ కాంక్లేవ్‌లో వ్యక్తమయ్యాయి. 'భవిష్యత్తును ఇంజనీరింగ్ చేయడం: ప్రధాన రంగాలలో ఆవిష్కరణలు' అనే అంశంపై ఈ కార్యక్రమం జరిగింది. నిపుణులు మాట్లాడుతూ రాబోయే కాలంలో ఉద్యోగ మార్కెట్ విస్తరిస్తూనే ఉంటుందని, అయితే ఏఐ ఆధారిత యుగానికి అనుగుణంగా విద్యార్థులు కొత్త నైపుణ్యాలను అలవర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమల సందర్శనలు, ఆచరణాత్మక అభ్యాసం ద్వారా తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సాంకేతిక నైపుణ్యాలతో పాటు అభ్యర్థుల ప్రవర్తన, వైఖరి కూడా నియామకాలలో కీలక పాత్ర పోషిస్తాయని, విజయానికి 75 శాతం వరకు ఇవే కారణమని పేర్కొన్నారు. ఈ కాంక్లేవ్ ప్రారంభోత్సవంలో నిసప్ సెమికండక్టర్స్ లో ఇండియా ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ అధిపతి ప్రీత్ యాదవ్, స్టెల్లాంటిస్ లో డెలివరీ లీడ్ సుమన్ గోర్లా ముఖ్య అతిథులుగా పాల్గొని కీలకోపన్యాసాలు చేశారు. కోర్ ఇంజనీరింగ్ రంగాల భవిష్యత్తును నిర్మించడంలో ఆవిష్కరణలు, పరిశ్రమ-విద్యాసంస్థల సహకారం ప్రాముఖ్యతను వారు వివరించారు. ఇండస్ట్రీ కాంక్లేవ్‌లో భాగంగా మూడు ప్యానెల్ చర్చలు నిర్వహించారు. 'పారిశ్రామిక భవిష్యత్తును నడిపించడం: శక్తి, చలనశీలత, తయారీ' అంశంపై జరిగిన తొలి చర్చలో యాక్సిస్ ఎనర్జీ హెచ్ఆర్ అధిపతి వీణ పుత్రేవుల, ప్రజ్ ఇండస్ట్రీస్ డీజీఎం యోగేష్ ఖటాలే, ఓడీఎఫ్ డీజీఎం కె.సి. మోహన్, అల్ట్రాటెక్ ఆపరేషన్స్-సేల్స్ అధిపతి ఎన్. శ్రీనివాసరావు పాల్గొన్నారు. దీనిని మెకానికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జయ ప్రకాష్ శ్రీవాస్తవ సమన్వయం చేశారు.'వ్యూహాత్మక మార్పు: హార్స్ పవర్ నుంచి కంప్యూట్ పవర్' అంశంపై జరిగిన రెండో ప్యానెల్ చర్చలో డ్రోనవేషన్ ఇండస్ట్రియల్ ఏఐ డ్రోన్ సీఈవో డాక్టర్ సౌరభ్ శ్రీవాస్తవ, ఎంఓసార్ట్స్ సీటీవో డాక్టర్ ఎ. కృష్ణకాంత్, అనలాగ్ పోర్ట్ డైరెక్టర్ వై. షమీర్, బాష్ ఫంక్షనల్ ఎక్సలెన్స్ లీడ్ వంశీ మగపు, గ్లోబల్ ఫౌండ్రీస్ డిజైన్ ఇంజనీర్ ప్రియాంకర్ మాధురియా పాల్గొన్నారు. దీనిని గీతం బీటెక్ విద్యార్థిని పర్ణిక సురేష్ సూరిసెట్టి సమన్వయం చేశారు.' సాంకేతిక నైపుణ్యాలకు మించి సామర్థ్యాలను పెంపొందించడం: కోర్ ఇంజనీరింగ్‌లో అవకాశాలు' అంశంపై జరిగిన మూడో ప్యానెల్ చర్చలో బాష్ యూనివర్సిటీ రిలేషన్స్ ప్రణీత్ సరన్, స్టెల్లాంటిస్ టాలెంట్ అక్విజిషన్ లీడ్ నిషితా రాయ్ పాల్గొన్నారు. సీజీసీ ప్రతినిధి ఎల్. వంశీకృష్ణ ఈ చర్చను సమన్వయం చేశారు.కార్యక్రమంలో భాగంగా పరిశ్రమ నిపుణులు గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్‌లోని అత్యాధునిక ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలను సందర్శించారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలను ఏర్పాటు చేసినందుకు విశ్వవిద్యాలయ యాజమాన్యాన్ని అభినందించారు.తొలుత గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు స్వాగతోపన్యాసం చేయగా, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి సూచించారు. సీజీసీ అసిస్టెంట్ మేనేజర్ కె. వాసుదేవ్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఇందులో సీజీసీ డైరెక్టర్ డాక్టర్ కె. మమతారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్చి 16న స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్



**పాల్వంచ రూరల్ న్యూస్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం క్రీడా పాఠశాల కిన్నెరసాని లో 5వ తరగతి (40 సీట్లు) ప్రవేశాలకు మార్చి 16 మరియు 17 తేదీలలో భద్రాది కొత్తగూడెం జిల్లాలో 4వ తరగతి చదువుతున్న బాలబాలికలకు సెలక్షన్స్ ఉంటాయని ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు తెలిపారు.శుక్రవారం స్థానిక క్రీడా పాఠశాల కిన్నెరసానిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. మార్చి 16వ తేదీ బాలురకు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు మరియు బాలికలకు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కాచనపల్లి నందు ఫిజికల్ ఫిట్నెస్ బ్యాటరీ టెస్ట్ ద్వారా ఎంపికలు ఉంటాయని తెలిపారు.కిన్నెరసాని లో బ్యాక్లాగ్ సీట్లు 9వ తరగతి 1సీటు, 8వ తరగతి 4 సీట్లు,5వ తరగతి 7సీట్లు ఉన్నవి మరియు స్పోర్ట్స్ స్కూల్ కాచనపల్లిలో 6వ తరగతి 3 సీట్లు, 7వ తరగతి 7 సీట్లు 9వ తరగతి 2 సీట్లు కలవు అని అన్నారు.ఈ అవకాశాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 4వ తరగతి చదువుతున్న గిరిజన బాల బాలికలు సద్వినియోగం చేసుకోగలరని కోరారు.ఈ సమావేశంలో ఎం..చందు మరియు ఫిజికల్ డైరెక్టర్ ఎస్ బాలసుబ్రమణ్యం, వార్డెన్ పి.వెంకటేశ్వర్లు, స్టాఫ్ సెక్రటరీ ఎస్.బాలు, ఇంగ్లీష్ బాలు మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతోపాటు చదువులోను ప్రతిభ చూపాలి : టి డబ్ల్యూ స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాల్ రావు

**- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి**



**పాల్వంచ రూరల్ న్యూస్** కిన్నెరసాని క్రీడా పాఠశాలలో చదువుతున్న క్రీడా విద్యార్థులు మార్చి 14 నుంచి ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న సందర్భంగా జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు, ఏఎస్ఓ వెంకటనారాయణ విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. వారు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి క్రీడలతో పాటు విద్యలో కూడా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.ట్రైబల్ వెల్ఫేర్ అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటనారాయణ మాట్లాడుతూ పరీక్షలకు భయపడకుండా ధైర్యంగా రాయాలని అన్నారు. విద్యార్థులు 100% ఫలితాలు సాధించి గురువులకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్ .చందు, ఫిజికల్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, స్టాఫ్ సెక్రటరీ ఎస్ బాలు, వార్డెన్ పి .వెంకటేశ్వర్లు, ఆంగ్ల ఉపాధ్యాయుడు బాలునాయక్ వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధ ద్వారా అభ్యసన అభివృద్ధి:జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** కృత్రిమ మేధా ద్వారా అభ్యసన అభివృద్ధిని సాధించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్ అన్నారు. జిల్లాలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన 84 పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు కృత్రిమ మేధ ద్వారా అభ్యసన అభివృద్ధి అనే కార్యక్రమం పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లాలో గత ఫిబ్రవరి నెలలో 6 పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం ఈ సంవత్సరం 84 పాఠశాలకు విస్తరించి 592 మంది విద్యార్థులకు దీనిని చేరువ చేశామని, దీని ద్వారా విద్యార్థులలో అభ్యసన అభివృద్ధి జరుగుతున్నదని అన్నారు. ఈ ఉపకరణంలో జరిగిన మార్పులు గురించి వివరిస్తూ నూతనంగా ఉపాధ్యాయులే ఆయా పాఠశాలల విద్యార్థుల యొక్క ప్రగతిని తెలుసుకోవడానికి అనుగుణంగాను, మరియు పిల్లలు అక్షరాలను గుర్తించే విధానము, సంఖ్యలను గుర్తించడం మరియు సంఖ్యలను పోల్చటం అనే అంశాలను నూతనంగా పొందుపరచబడినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలల్లో అందుబాటులో ఉన్న ట్యాబ్ ల ద్వారా పిల్లలతో సాధన చేయించాలని ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయులు దీనిని అదనపు భారంగా కాకుండా కేవలం పిల్లలు ఉత్సాహవంతంగా నేర్చుకొని తద్వారా ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యాలకు అనుగుణంగా అభ్యసనాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఉపయోగపడే ఒక గొప్ప సాధనమని భావిస్తే తప్పక విజయం సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజు 65 మంది ఉపాధ్యాయులు రెండవ రోజు 70 మంది మొత్తం 135 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా రేణుక, వెంకట నిర్మల, పుష్పశ్రీ, శేషగిరిరావు, శ్రీనివాస రావులు వ్యవహరించారు.

# తాసిల్దార్ గా నూతన బాధ్యతలు చేపట్టిన - పి వైకుంఠరావును మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ - సామాజికవేత్తలు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.14**

తిరువూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఏవో గా విధులు నిర్వహించి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నేడు తిరువూరు తాసిల్దారుగా నూతన బాధ్యతలు చేపట్టిన పి.వైకుంఠరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాను అందించిన జర్నలిస్ట్ మెహర్ బాబా,ఎమ్మార్పీఎస్ నాయకులు మాదాస్ టైటాస్,వైఎస్ఆర్సిపి పట్టణ కార్యదర్శి సింగపోగు రాంబాబు

# ఖాళీ సిలిండర్, కట్టెల పొయ్యి వంట చేసి సిపిఐ వినూత్న నిరసన




**మన మహతి.న్యూస్ ప్రతినిధి.**దేశంలో గ్యాస్ ధర పెంచటాన్ని నిరసిస్తూ వనపర్తి అంబేద్కర్ చౌక్ లో సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్ కు దండ వేసి, కట్టెల పొయ్యి పై వంట చేసి వినూత్న నిరసన తెలిపారు. మోడీ పాలనకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అమెరికా ఇజ్రాయిల్-ఇరాన్ మధ్య యుద్ధం పేరుతో వంటగ్యాస్ సిలిండర్ ధరను రూ. 60, వాణిజ్య సిలిండర్ ధరను రూ. 115 కు పెంచటం బిజెపి నరేంద్ర మోడీ పాలనా వైఫల్యానికి నిదర్శనమని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ పట్టణ కన్వీనర్ జయమ్మ విమర్శించారు. ట్రంపు తనకు దోస్తునని గొప్పలు చెబుతున్న నరేంద్ర మోడీ ఎందుకు యుద్ధాన్ని నివారించడం లేదని, గ్యాస్ ధరలను ఎందుకు సామాన్యులు మోయలేనంతగా పెంచుతున్నారని విమర్శించారు. గ్యాస్ దొరికే పరిస్థితి లేక హోటల్లు గ్యాస్ తో చేస్తే ఉత్పత్తులన్నీ ఆగిపోయి దేశం అస్తవ్యస్తంగా మారిందన్నారు. దేశంలో ఎక్కడ గ్యాస్ దొరకకపోయినా కొరతలేదని బుకాయిస్తున్న అబద్దాల నరేంద్ర మోడీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.యుద్ధం నేపథ్యంలో గ్యాస్ను తగినంత నిలువ చేసుకోలేని అసమర్ధుడైన మోడీ గద్దె దిగాలని డిమాండ్ చేశారు. 'పెరిగే ధరలకు హద్దే లేదు... ఏలేవానికి బుద్దే లేదు' 'పెరిగిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ధరల పెరుగుదలపై రికార్డు చేసి వినిపించిన పాటలు ప్రజలను ఆకర్షించాయి. ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా గౌరవ అధ్యక్షురాలు, మాజీ కార్యదర్శి కళావతమ్మ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ తదితరులు మాట్లాడగా, తెల్ల రాళ్లపల్లి మాజీ ఉప సర్పంచ్ కాకం బాలస్వామి, చిన్న కురుమన్న, ఎర్రకురుమన్న, పృథ్వి నాదం, రమణ, వంశీ, వెంకటమ్మ, జ్యోతి, సుప్రియ, ఖాసీం బీ, ఖాజా, అలివేల, మైనూస్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 14**

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వేదికగా చెత్త సేకరణ రిక్షాలను మరియు డస్ట్ బిన్ లను పంపిణీ చేసిన శాసనసభ్యులు కోలిక పూడి శ్రీనివాసరావు ఈ సందర్భంగా. చెత్త సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి ప్రజల్లో పరిశుభ్రత పై అవగాహన కల్పించడానికి ఈ పరికరాలు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే అన్నారు. గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రత గా ఆరోగ్యవంతం గా ఉంచటం ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దల భారతి,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు మరో ముందడుగు



**మెప్మా ఆర్పీలకు హోమ్ కంపోస్ట్ కిట్స్ అందించిన శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు**

**పర్యావరణ పరిరక్షణకు మరో ముందడుగు!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 14**

గృహ స్థాయిలో తడి వ్యర్థాల నిర్వహణను ప్రోత్సహించేం దుకు మెప్మా ఆధ్వర్యంలో తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం నందు హోమ్ కంపోస్టింగ్ బిన్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి శాసన సభ్యులు,అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు మెప్మా ఆర్పీలు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివారావు మాట్లాడుతూ,ప్రతి ఇంట్లో వంటింటి నుంచి వచ్చే తడి చెత్తను సక్రమంగా నిర్వహించడం చాలా అవసరమని తెలిపారు. హోమ్ కంపోస్టింగ్ బిన్స్ ద్వారా తడి వ్యర్థాలను సులభంగా సేంద్రియ ఎరువుగా మార్చుకోవచ్చని,దీని ద్వారా చెత్త సమస్య తగ్గి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని వివరించారు.

ఇళ్లలోనే తడి చెత్తను కంపోస్టింగ్ చేయడం వల్ల చెత్త నిల్వలు తగ్గి, పరిశుభ్రమైన పరిసరాలు ఏర్పడుతుంది.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఇళ్లలో హోమ్ కంపోస్టింగ్ విధానాన్ని అనుసరించాలన్నారు.

కమీషనర్ కె.మనోజ మాట్లాడుతూ మన తిరువూరును స్వచ్ఛ తిరువూరు గా తయారువేయవలసిన భాద్యత మనందరిదీ అని,తడి వ్యర్థాలను ఖాళీ స్థలాలలో కానీ వీధులలో కానీ పడవేయకుండా హోమ్ కంపోస్ట్ చేస్తే మన పట్టణము ఆరోగ్యాకరమైన పట్టణముగా తయారు అవుతుంది అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సీఎంఎం,సుధారాణి మెప్మా ఆర్పీలకు మరియు సంఘ సభ్యులకు హోమ్ కంపోస్టింగ్ తయారుచేసే విధానం గురించి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం నందు మునిసిపల్ చెర్మన్ కొలికపోగు నిర్మల,మెప్మా ఇంచార్జీ సిఓ వెంకయ్య,సి ఓ.కమలాకర్ డీఈవో బాజీ ఆర్పీలు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు.

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్ గారు.**



**సంగారెడ్డి, మార్చ్ 13,మన మహతి న్యూస్ :** మార్చి–14 నుండి ఏప్రిల్–16 వరకు నెల రోజు పాటు జరగనున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 92 పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్న ఈ పరీక్షకు విద్యార్థులు సకాలంలో హాజరు కావాలసిందిగా సూచించారు. పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. ప్రజలు పరీక్ష కేంద్రం వద్ద గుంపులుగా తిరగడం నిషేధమని స్పష్టం చేశారు. ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఇతర ఎవరూ కూడా పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్ వినియోగించరాదని తెలిపారు.

ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రం పరిసరాలలో 200 మీటర్ల దూరం వరకు ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించడం జరిగిందన్నారు. పరీక్షకు సంభందించి ఎలాంటి అసత్య ప్రచారాలు చేసిన నమ్మరాదని, ప్రత్యేక బందోబస్తు నడుమ పరీక్షలు జరుగుతాయని అన్నారు. తప్పుడు ప్రచారాలు చేసే వ్యక్తులపై జిల్లా పోలీసు కేంద్రం నుండి ప్రత్యేక నిఘా ఉంటుందని హెచ్చరించారు.

# మార్చి 13 నుంచి 17 వరకు క్రీడా పాఠశాల ఎంపికలు: ఎంఇఓ పి .కృష్ణయ్య



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** తెలంగాణ క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాల కోసం మార్చి 13 నుంచి 17 వరకు లక్ష్మీదేవి పల్లి మండల విద్యా వనరుల కేంద్రంలో మండల స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి పి.కృష్ణయ్య తెలిపారు. ప్రస్తుతం 3వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఈ ఎంపికల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. తెలంగాణ క్రీడా పాఠశాలలు హకీంపేట్, మేడ్చల్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఉన్నాయి. ఈ ఎంపికలను మండల వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు క్రీడా పాఠశాల ఎంపికలలో పాల్గొనాలని ఎంఈఓ కృష్ణయ్య తెలిపారు.

# ఇల్లందులో గిరిజన విద్యాసంస్థల సందర్శన --

**- కొత్త భవనాల ప్రతిపాదనలు పంపిస్తాం: ఈఈ మధుకర్**



**మన మహతి న్యూస్ ఇల్లందు** ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన సంఘాల అభ్యర్థన మేరకు ఇల్లందు పట్టణంలోని గిరిజన విద్యాసంస్థలను గిరిజన సంక్షేమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ సందర్శించారు. గిరిజన బాలికల వసతి గృహానికి తాత్కాలిక మరమ్మత్తులతో పాటు కొత్త భవన నిర్మాణానికి ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. అనంతరం బాలికల ఆశ్రమ పాఠశాలలో అవసరమైన మరమ్మత్తులకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని చెప్పారు. 1953లో నిర్మించిన బాలుర ఆశ్రమ పాఠశాల భవనం శిథిలావస్థలో ఉన్నందున కొత్త భవన నిర్మాణానికి ప్రాజెక్ట్ అధికారి ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు.

# కామేపల్లి మండలంలో అభివృద్ధి పనుల ప్రారంభం

**- మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికిన ఈఈ మధుకర్**



**మన మహతి న్యూస్ కామేపల్లి** గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో కామేపల్లి మండలంలో నిర్మించిన బీటీ రోడ్లు, అలాగే పింజారమడుగు, ముచర్లలో పూర్తైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభానికి వచ్చిన రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కొరము కనుకయ్యలకు గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ ఘన స్వాగతం పలికారు.ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమానికి సంబంధించిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కొరము కనుకయ్య ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గిరిజన శాఖ ఉప ఇంజనీర్ రాజు, సహాయ ఇంజనీర్ మహేందర్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారుల బంగారు భవిష్యత్తుకు 'లిటిల్ లెర్నర్స్' నాంది

**నాగారం డివిజన్ పరిధిలో ప్లే స్కూల్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి**



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం మార్చ్ 13 ప్రతినిధి:**
మారుతున్న జీవనశైలికి అనుగుణంగా చిన్నారులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు, క్రమశిక్షణతో కూడిన పునాది వేయడంలో ప్లే స్కూల్స్ పాత్ర కీలకమని నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ వార్డు–-5 నాగారం డివిజన్ పరిధిలోని ఆర్.ఎల్. నగర్ -- వినాయక్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "లిటిల్ లెర్నర్స్ ప్లే స్కూల్" శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాలను ప్రారంభించారు.పునాది బలంగా ఉండాలి:ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్న వయసులోనే పిల్లలకు సరైన విద్యను అందిస్తేనే వారి భవిష్యత్తు బాగుంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా పునాదుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానిక ప్రాంతాల్లో అత్యాధునిక సదుపాయాలతో కూడిన విద్యాసంస్థలు రావడం శుభపరిణామమని ఆయన కొనియాడారు.ఆటపాటలతో విద్యాబోధన:పాఠశాల ప్రిన్సిపల్ మానసా దేవి మాట్లాడుతూ.. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా చిన్నారుల మానసిక, శారీరక వికాసానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించేలా ఆటపాటలతో కూడిన ప్రత్యేక పాఠ్య ప్రణాళికను సిద్ధం చేసినట్లు వెల్లడించారు.పాల్గొన్న ముఖ్య నేతలు:ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందాడి శ్రీనివాస్ రెడ్డి, పొట్ట పరమేష్, పంగ శ్రీహరి, కస్తూరి రవి తదితరులు పాల్గొని పాఠశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు కాలనీ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీరామ్ నగర్ కాలనీలో చర్చి వివాదం పరిష్కారం: ముగిసిన ఏళ్లనాటి విభేదాలు

**ముప్పు శ్రీనివాసరెడ్డి చొరవతో ఇరు వర్గాల మధ్య కుదిరిన రాజీ**

**నేడు సీఐ సమక్షంలో కేసుల ఉపసంహరణ ప్రక్రియ**





**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం మార్చ్ 13 ప్రతినిధి**నాగారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న చర్చి నిర్వహణ వివాదం ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది. నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో శనివారం నిర్వహించిన చర్చలు సఫలం కావడంతో, ఇరు వర్గాల మధ్య శాశ్వత పరిష్కారం లభించింది.ామరస్యంగా చర్చలు: కాలనీలో చర్చి నిర్వహణ అంశంపై చర్చి నిర్వాహకులకు, స్థానిక నివాసితులకు మధ్య గత కొంతకాలంగా తీవ్ర విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కాలనీలో శాంతి నెలకొల్పేందుకు ముప్పు శ్రీనివాసరెడ్డి ఇరు వర్గాల ప్రతినిధులను ఒకే వేదికపైకి తీసుకువచ్చారు. పరస్పర అవగాహనతో, సామరస్యపూర్వక వాతావరణంలో సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించగా, ఇరు వర్గాలు రాజీకి అంగీకరించాయిపోలీస్ కేసులకు స్వస్తి: రాజీ ప్రక్రియలో భాగంగా గతంలో ఒకరిపై ఒకరు పెట్టుకున్న పోలీస్ కేసులను కూడా ఉపసంహరించుకోవాలని నిర్ణయించారు. ఆదివారం సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సమక్షంలో ఈ కేసుల పరిష్కారానికి సంబంధించిన అధికారిక ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు కాలనీ వర్గాలు తెలిపాయి.

శ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ హర్షం:ఏళ్లనాటి సమస్యకు పరిష్కారం లభించడంతో శ్రీరామ్ నగర్ ఎల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కాలనీలో శాంతిని, సఖ్యతను నెలకొల్పడానికి ప్రత్యేక చొరవ చూపిన ముప్పు శ్రీనివాసరెడ్డికి అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ పెద్దలు మరియు నివాసితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ చర్చల కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ పెద్దలు, యువకులు మరియు ఇరు వర్గాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఉగాది కానుకగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ఆర్థిక సహాయం విడుదల

**ప్రధానమంత్రి - ముఖ్యమంత్రి - డిప్యూటీ ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం!**



**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 14**
పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 2026,ఉగాది కానుకగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 3.0.పథకాల కింద ప్రభుత్వం మూడో విడత ఆర్థిక సాయంను విడుదల చేయటంతో కూటమి నేతలు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ మోడీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ.ఈ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.6,000 చొప్పున జమ చేయనున్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటా కలిపి మొత్తం రూ.2,676 కోట్లను విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.1,874 కోట్లు ఉండటం విశేషం.అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ 3.0 పథకాల కింద రైతులకు రెండు విడతలుగా రూ.14,000 అందించారు.

ఈరోజు జమ చేయనున్న రూ.6,000తో కలిపి రైతులకు సంవత్సరానికి ఇచ్చే రూ.20,000 ఆర్థిక సాయం పూర్తవుతుంది. రైతుల ఆర్థిక భారం తగ్గించి వారికి మరింత మద్దతు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు స్థిరమైన ఆర్థిక మద్దతు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

రైతాంగానికి ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రైతులకు స్థిరమైన ఆర్థిక మద్దతు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు మహిళలు రైతులు పాల్గొన్నారు.

# 'లేబర్ పిల్లలు అవసరం లేదు, టీసీ ఇచ్చి పంపిస్తాం!' - గురుకుల పాఠశాలలో విద్యార్థినికి అవమానం

అనారోగ్య ు సంబంధించి చికిత్స చేయించుకుని తిరిగొచ్చిన విద్యార్థినిని గురుకుల సిబ్బంది దుర్భాషలాడుతూ ఇంటికి పంపించిన అమానవీయ ఘటన మెదక్? జిల్లాలో జరిగింది. 22 రోజులుగా తమ కుమార్తెను పాఠశాలకు రానివ్వకపోవడంతో ఆ విద్యార్థిని తండ్రి జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్?ను కలిసి విన్నవించడంతో ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. అసలేం జరిగిందంటే?బాధితులు తెలిపిన వివరాల ప్రకారం : మెదక్? జిల్లా కొల్చారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన విద్యార్థిని మెదక్ బాలికల గురుకులంలో ఏడో తరగతి విద్యనభ్యసిస్తున్నారు. ఫిబ్రవరి 20న కిడ్నీలో రాళ్లుండటంతో అనారోగ్య సమస్యతో బాధ పడుతుండడంతో, పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు పాఠశాలకు వచ్చి వైద్యచికిత్స చేయించి ఇంటికి తీసుకెళ్లారు. వారం రోజుల తర్వాత గురుకులానికి తీసుకెళ్లగా, అక్కడి నర్సు పూర్తిగా తగ్గిన తర్వాతే రావాలని సూచించగా, ఇంటికి వెళ్లిపోయారు. ఈ నెల 6వ తేదీన మరోసారి వచ్చి గురుకుల ప్రిన్సిపల్ తారాసింగ్‌ను కలిశారు. తరగతి ఉపాధ్యాయురాలు లేరని, మరో వారం తర్వాత రావాలని సూచించి పంపించారు. అదే సమయంలో లేబర్లను చేర్చుకోవద్దని, టీసీ ఇచ్చి పంపిస్తామంటూ నర్సు, వాచ్‌మెన్లు దుర్భాషలాడారని విద్యార్థిని తల్లిదండ్రులు వాపోయారు.

పాఠశాల సిబ్బంది దురుసు ప్రవర్తన : స్కూల్లో జరిగే విషయాలన్నీ తల్లిదండ్రులకు చెబుతున్నానని పాఠశాల సిబ్బంది తనని బెదిరిస్తున్నారని విద్యార్థిని వాపోయారు. నువ్వింకా మూడేళ్లు ఇక్కడ ఎలా చదువుతావో చూస్తామని తనను భయపెట్టిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. అంతేకాకుండా అనారోగ్యానికి గురై వాంతులు చేసుకున్న సందర్భంలో కూడా తన పట్ల ఆశాజ్యోతి అనే నర్సు దురుసుగా ప్రవర్తించారని విద్యార్థిని బోరున విలపించింది.

తన తల్లిదండ్రులను కూడా కించపరిచేలా అవమానకర వ్యాఖ్యలు చేసిందని వాపోయింది. ఇదే విషయంపై ప్రిన్సిపల్‌ను వివరణ కోరగా ఈ నెల 6వ తేదీన విద్యార్థిని, ఆమె తండ్రి రాగా, నొప్పి తగ్గిందా అని అడగ్గా ఇంకా పూర్తిగా తగ్గలేదని చెప్పడంతో చికిత్స పొంది చేసిందని వాపోయింది. ఇదే విషయంపై ప్రిన్సిపల్‌ను వివరణ కోరగా ఈ నెల 6వ తేదీన విద్యార్థిని, ఆమె తండ్రి రాగా, నొప్పి తగ్గిందా అని అడగ్గా ఇంకా పూర్తిగా తగ్గలేదని చెప్పడంతో చికిత్సరావాలని సూచించినట్లుగా చెప్పినట్లుగా ఆమె తెలిపారు. దుర్భాషలాడిన విషయం తనకు తెలియదని, దీనిపై విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.

"నేను ఏడో తరగతి చదువుతున్నాను. పాఠశాల సిబ్బంది నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సూటిపోటి మాటలతో టార్చర్ చేస్తున్నారు. తోటి విద్యార్థులందరి ముందు మా తల్లిదండ్రులను తక్కువ చేస్తూ లేబర్ ముఖాలు అన్నారు. అన్ని విషయాలు తల్లిదండ్రులకు ఎందుకు చెబుతున్నావు అని నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. నీవు ఇప్పుడే అబద్ధాలాడితే మూడేళ్లు ఎలా చదువుతావో చూస్తామని బెదిరిస్తున్నారు. ఈ పాప ప్రవర్తన ఏం బాగోలేదు టీసీ ఇచ్చేయండి అని అంటున్నారు"– మనస్విని, విద్యార్థినిపాఠశాలలో తిరిగి చేర్పించేలా చూడండి మేడం : ఇరవై రోజుల నుంచి తాను ఆరోగ్యంగా ఉన్నానని పాఠశాలకు వెళ్తానని చెప్పినప్పటికీ తనను పాఠశాలకు రానివ్వడం లేదని విద్యార్థిని కన్నీరు మున్నీరైంది. తన కుమార్తెను పాఠశాలలో చేర్పించేలా చూడాలని కలెక్టర్ ప్రతిమా సింగ్?కు తమ గోడును విద్యార్థిని తల్లిదండ్రులు ఎల్లం, జ్యోతిలు విన్నవించుకున్నారు.

"మా పాప అనారోగ్యంతో ఇబ్బంది పడుతుందంటే ఆస్పత్రిలో వైద్యచికిత్స చేయించాం. ఆ తర్వాత పది రోజులు ఇంటివద్ద ఉంచాం. అనంతరం స్కూల్?కు తీసుకువచ్చా. పాపకు పూర్తిగా తగ్గిన తర్వాతే తీసుకురండని సిబ్బంది చెబుతున్నారు. మేం ఎప్పుడు స్కూల్? వద్దకు వెళ్లినా పాపను నానా దుర్భాషలాడుతుంటారు. ఏమైనా అంటే టీసీ ఇస్తామంటున్నారు. మేం లేబర్? పని చేస్తామని, మా లాంటి వాళ్లను పాఠశాలలో చేర్చుకోమని, ఇలాంటి లేబర్? మాకు అవసరం లేదు టీసీ ఇస్తామని చెబుతున్నారు"– ఎల్లం, విద్యార్థిని తండ్రి

ఈ విషయంపై ప్రిన్సిపల్ తారా సింగ్ ఫోన్?లైన్?లో వివరణ కోరగా ఏడో తరగతి చదువుతున్న విద్యార్థిని మనస్వినిపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని ఆరోగ్యం కుదుటపడ్డాక తిరిగి పాఠశాలకు రావాలని సూచించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com